**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 146 | volume: : 1, Issue:146 | బుధవారం 24 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల : 3.00

# హైదరాబాద్‌లో తీవ్ర చలి గాలులు

## కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఒక్క అంకెకు చేరువ




**హైదరాబాద్, డిసెంబర్ 23 :** హైదరాబాద్ నగరంలో తీవ్ర చలి గాలులు కొనసాగుతున్నాయి. తగ్గుముఖం పట్టే సూచనలు లేకుండా చలి మరింత పెరుగుతుండటంతో ప్రజలు వణుకుతున్నారు. మంగళవారం తెల్లవారుజామున నమోదైన కనిష్ఠ ఉష్ణోగ్రతలు నగరంలోని పలు ప్రాంతాల్లో ఒక్క అంకెకు చేరువ కావడం గమనార్హం. సాధారణంగా జనవరిలో కనిపించే చలి, డిసెంబర్‌లోనే ఉద్ధృతంగా కొనసాగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.నినగరంలోని విశ్వవిద్యాలయాలు, శివారు ప్రాంతాలు, బహిరంగ ప్రాంతాల్లో చలి తీవ్రత ఎక్కువగా నమోదైంది. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ పరిసరాల్లో అత్యల్పంగా 9.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా, రాజేంద్రనగర్‌లో 10.1 డిగ్రీలు, మౌలాలి ప్రాంతంలో 10.6 డిగ్రీలు నమోదయ్యాయి. గచ్చిబౌలి, శివరాంపల్లి, గాయత్రి నగర్, ఆల్వాల్ టెలికాం కాలనీ వంటి ప్రాంతాల్లో కూడా 11 నుంచి 12 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.నినగర మధ్య ప్రాంతాలైన వెస్ట్ మారేడ్పల్లి, అంబేద్కర్ నగర్, కిషన్‌బాగ్, షేక్‌పేట్, జీడిమెట్ల, సులేమాన్ నగర్ ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 12 డిగ్రీల పరిధిలో కొనసాగాయి. బేగంపేట వాతావరణ శాఖ కార్యాలయం పరిధిలో 13 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా, ఎల్‌బీ స్టేడియం, గోల్కొండ, తిరుమలగిరి వంటి ప్రాంతాల్లోనూ దాదాపు ఇదే స్థాయిలో చలి నమోదైంది.నితీవ్ర చలి గాలుల ప్రభావంతో ఉదయ వేళల్లో పొగమంచు, చల్లని గాలులు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలికాలంలో సీజనల్ జ్వరం, జలుబు, దగ్గు వంటి సమస్యలు విస్తరిస్తున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు అవసరమని హెచ్చరిస్తున్నారు.మొత్తానికి, హైదరాబాద్ నగరం ప్రస్తుతం తీవ్రమైన చలి ప్రభావంలో కొనసాగుతోంది. రాబోయే కొన్ని రోజులు కూడా చలి తీవ్రత తగ్గే అవకాశం తక్కువగా ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రజలు తగినంత వెచ్చని దుస్తులు ధరించడం, ఆరోగ్యాన్ని కాపాడుకునే చర్యలు తీసుకోవడం అత్యవసరమని అధికారులు సూచిస్తున్నారు.

# జాతీయ భద్రతలో ప్రజలే బలమైన కవచం



- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము...

**న్యూఢిల్లీ, డిసెంబర్ 23 :** న్యూఢిల్లీలో నిర్వహించిన ఇంటెలిజెన్స్ బ్యూరో శతాబ్ది ఎండౌమెంట్ ఉపన్యాసంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ భద్రతపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాకేంద్రీకృత జాతీయ భద్రత, సమాజ భాగస్వామ్యంతో వికసిత్ భారత్ నిర్మాణం అనే అంశంపై ఆమె మాట్లాడారు. జాతీయ భద్రత ప్రభుత్వ సంస్థల బాధ్యతకే పరిమితం కాదని, ప్రజల చురుకైన భాగస్వామ్యం ఉన్నప్పుడే అది మరింత బలపడుతుందని స్పష్టం చేశారు.అప్రమత్తంగా ఉన్న పౌరులు జాతీయ భద్రత కోసం పని చేసే ప్రభుత్వ సంస్థలకు అప్రతిహత మద్దతుగా నిలుస్తారని రాష్ట్రపతి పేర్కొన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తి తన చుట్టూ జరుగుతున్న పరిణామాలపై జాగ్రత్తగా ఉండటం, అనుమానాస్పద కార్యకలాపాలపై అప్రమత్తంగా స్పందించడం దేశ భద్రతను మరింత దృఢంగా చేస్తుందని ఆమె అన్నారు. భద్రత అనేది సరిహద్దుల వరకే పరిమితం కాదని, అది గ్రామం నుంచి నగరం వరకు విస్తరించిన సమిష్టి బాధ్యతగా చూడాల్సిన అవసరం ఉందని వివరించారు.ప్రజాకేంద్రీకృత భద్రతకు జన్ భాగిదారే మూలస్తంభమని రాష్ట్రపతి స్పష్టంగా చెప్పారు. ప్రజలు ప్రభుత్వంతో కలిసి పనిచేసినప్పుడే భద్రతా వ్యవస్థలు ప్రభావవంతంగా పనిచేస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు.మారుతున్న కాలంలో భద్రతా సవాళ్లు కూడా కొత్త రూపాలు దాలుస్తున్నాయని, వాటిని ఎదుర్కోవాలంటే ప్రజల సహకారం అనివార్యమని పేర్కొన్నారు.

# గోషామహల్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం



- గోషామహల్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం...
- ప్రజారోగ్యం, మౌలిక సదుపాయాల బలోపేతమే లక్ష్యం: ఎమ్మెల్యే రాజా సింగ్...

**హైదరాబాద్, డిసెంబర్ 23** గోషామహల్ డివిజన్‌లో పౌర మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచే లక్ష్యంతో పలు కీలక అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాజా సింగ్ ప్రారంభించారు. డ్రైనేజీ, వరదనీటి నిర్వహణ వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అందించడమే ఈ పనుల ప్రధాన ఉద్దేశ్యమని ఆయన తెలిపారు.నిఈ సందర్భంగా ప్రేమ్ లాల్ జీ గల్లీ, శివానంద్ హోటల్ పక్కన రూ.10 లక్షల వ్యయంతో కొత్త సీవరేజ్ లైన్ పనులను ప్రారంభించారు. అలాగే జింశీ చౌరాయ్ వద్ద, వాల్మీకి మందిరం సమీపంలో రూ.31 లక్షల అంచనా వ్యయంతో స్టార్మ్ వాటర్ లైన్ ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. పాన్‌మండి వే, హనుమాన్ మందిరం పక్కన రూ.16 లక్షలతో మరో కొత్త సీవరేజ్ లైన్ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనుల ద్వారా వర్షాకాలంలో నీటి నిల్వలు తగ్గి, పరిశుభ్రత మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నిప్రజల ఆరోగ్యం, భద్రతే తన ప్రథమ ప్రాధాన్యమని ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. గోషామహల్‌లో ఎన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న మౌలిక సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల నాణ్యతపై ఎలాంటి రాజీపడబోమని, ప్రతి రూపాయి ప్రజల మేలు కోసమే ఖర్చవుతుందని ఆయన అన్నారు.

# అనుకున్న గడువులోనే మేడారం పనులు పూర్తి

- తాత్కాలికాలు కాదుడ రెండు వందల ఏళ్లు నిలిచే శాశ్వత అభివృద్ధి...
- ఆదివాసీ గిరిజనుల మనోభావాలకు భంగం కలగనివ్వం: మంత్రి పొంగులేటి...
- మంత్రి సీతక్క...

**మేడారం, డిసెంబర్ 23 :** మేడారం మహాజాతరను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తాత్కాలిక పనులు కాకుండా, కనీసం 200 సంవత్సరాలు చెక్కుచెదరకుండా ఉండేలా శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. ఆదివాసీ గిరిజనుల ఆచారాలు, సంప్రదాయాలు, మనోభావాలకు ఎలాంటి భంగం కలగకుండా పనులు సాగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.నిమేడారం జాతరకు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది భక్తులు వచ్చి శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకుంటారని మంత్రి గుర్తుచేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణం, గద్దెల ప్రాంతాలు, రహదారులు, మౌలిక సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మంగళవారం మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీవో చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్‌తో కలిసి మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు.నిశ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులు, సాండ్‌స్టోన్ శిల్పాల లిపి చిత్రాలు, క్యూ లైన్ నిర్మాణం, గోవిందరాజు పగిడిద్దరాజుల గద్దెల పనులు, ఆలయ ఫ్లోరింగ్, ప్రహరీలో వెదురు బొంగు ఆకృతిలో ఏర్పాటు చేస్తున్న స్తంభాలు, చిలుకలగుట్ట రోడ్డు, స్తూపం, కన్నెపల్లి, జంపన్నవాగు, ఆర్టీసీ బస్ స్టేషన్ పరిసరాల్లో జరుగుతున్న పనులను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మేడారం హరిత హోటల్‌లో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, గుత్తేదారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పనుల పురోగతిపై కూలంకషంగా చర్చించి దిశానిర్దేశం చేశారు.నిఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డిసెంబర్ 31వ తేదీ లోపు ఆలయ ప్రాంగణ పనులు, రాత్రి నిర్మాణాలు, సివిల్ వర్క్స్, గద్దెల చుట్టూ గ్రిల్స్, ప్రాకారం బయట సీసీ రోడ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇతర అభివృద్ధి పనులు జనవరి 5వ తేదీ లోపు పూర్తి చేయాలని, ప్రధాన ద్వారం పనులు కూడా అదే గడువులో ముగించాలని సూచించారు. ఆలయ ప్రాంగణం, గద్దెల పరిసరాలు, రహదారుల వెంట లైటింగ్ పనులు వేగంగా పూర్తిచేయాలని, గద్దెలకు చేరుకునే హరిత వై జంక్షన్ నుంచి గద్దెల వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతర సమయంలో త్రాగునీటికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత ప్రాతిపదికన వాటర్ ట్యాంకులు నిర్మించాలని ఆదేశించారు.నిదేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు వచ్చే మేడారం మహాజాతరకు ఈసారి గతంతో పోలిస్తే దాదాపు 200 శాతం ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. అందుకు అనుగుణంగా రహదారుల విస్తరణ, 29 ఎకరాల భూసేకరణతో విశాల ప్రదేశాల ఏర్పాటు, శాశ్వత అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. అధికారులంతా పట్టుదలతో సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.




# రాష్ట్ర సచివాలయంలో సుదీర్ఘ సమీక్ష

## శాఖల సమన్వయమే ప్రభుత్వ విజయానికి మూలం: సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, డిసెంబర్ 23:** నిరాష్ట్ర సచివాలయంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. రెండేళ్ల ప్రజాపాలనలో ప్రభుత్వం పలు కీలక విజయాలు సాధించిందని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. గత అనుభవాలను విశ్లేషిస్తూ, రేపటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్పష్టమైన ప్రణాళికలు రూపొందించుకున్నామని తెలిపారు.ఎంత గొప్ప ప్రణాళిక అయినా ఆచరణ, కార్యాచరణ లేకపోతే ఫలితాలు సాధ్యం కావని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విధానాలు కాగితాలకే పరిమితం కాకుండా నేలమీద అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ప్రణాళికల అమలులో వేగం, నాణ్యత, జవాబుదారీతనం కీలకమని సూచించారు.ఈ ప్రక్రియలో శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఒక శాఖ నిర్ణయాలు మరొక శాఖ పనులతో అనుసంధానమై ఉంటాయని, సమన్వయం లేకపోతే ప్రభుత్వ విధానాలు ఆశించిన ఫలితాలు ఇవ్వవని అన్నారు. అందుకే అన్ని శాఖలు సమష్టిగా, ఒకే లక్ష్యంతో పనిచేయాలని అధికార యంత్రాంగానికి మార్గనిర్దేశం చేశారు.ప్రభుత్వ విధానాలు విజయవంతం కావాలంటే అధికారుల సహకారం, పనిలో జవాబుదారీతనం అత్యంత ముఖ్యమని సీఎం అన్నారు.

# నారపల్లిలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం కవిత



- ప్రమాదంలో గాయపడిన తండ్రీకుమార్తెకు తక్షణ సహాయం చేసిన కవిత...

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 23 : నియాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో భాగంగా బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్తున్న సమయంలో నారపల్లి వద్ద అప్రమత్తత, మానవత్వం కలసి కనిపించాయి. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు అభివాదం చేసేందుకు ప్రయత్నించిన తండ్రీకుమార్తె బైక్‌పై నుంచి కింద పడిపోవడంతో స్థానికంగా ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. ఈ ఘటనను గమనించిన కవిత వెంటనే తన వాహనాన్ని ఆపి, ప్రమాదంలో గాయపడిన తండ్రీకుమార్తె వద్దకు వెళ్లారు. వారి పరిస్థితిని తెలుసుకుని ఆలస్యం చేయకుండా తన కాన్వాయ్‌లోని వాహనంలో సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. తక్షణ చర్యలతో బాధితులకు అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టారు. ఆస్పత్రిలో తండ్రీకుమార్తెలకు ప్రథమ చికిత్స అందేలా తెలంగాణ జాగృతి నాయకులు ఏర్పాట్లు చేశారు. గాయాల తీవ్రతను వైద్యులు పరిశీలించి చికిత్స అందించారు. బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన కవిత, పూర్తి చికిత్స అందేలా చూడాలని జాగృతి నాయకులను ఆదేశించారు.

## జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో మెరుగైన ఫలితాలు సాధించాలి

**-ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 23,( మన వార్త ప్రతినిధి)**జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళశాలలో మెరుగైన ఫలితాలు సాధించాలని ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.నిమంగళవారం సమీకృత కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపల్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూనిఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఆయా కళాశాల వారిగా గత ఏడాది ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన పరీక్షల ఫలితాలపై సమీక్ష నిర్వహించి ఎదురైన సమస్యల గూర్చి ప్రిన్సిపల్ లతో ఆరా తీశారు. ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు అన్ని సబ్జెక్ట్ పైన ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని కఠిన సబ్జెక్ట్ మీద ఎక్కువ ఫోకస్ పెట్టీ చదివించాలని తెలిపారు. జనవరి, ఫిబ్రవరి నెలలో బోర్డ్ పరీక్షల వరకు 50 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చెయ్యాలని పిల్లలకు ప్రత్యేక తరగతులు పెట్టాలనీ ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత కావాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థులనీ ప్రోత్సహించి చదువులో మంచి ఉత్తీర్ణత సాధిస్తే వచ్చే ఏడాదీ ఎక్కువ మొత్తంలో కళాశాలలో అడ్మిషన్లు వస్తాయని ఆది దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆదేశించారు. ప్రిన్సిపల్ అధ్యాపకులు మీ యొక్క ధర్మం సక్రమంగా నిర్వహించాలి. విద్యార్థులకు మంచి చదువు క్రమశిక్షణ నేర్పించి ఉన్నత శిఖరాలకు చేరుకునేలా తయారు చెయ్యాలని తెలిపారు. అలాగే జిల్లాలో పలు జూనియర్ కళాశాలలో మేజర్, మైనర్ రిపేర్లు జనవరి 15 లోపు పూర్తి చెయ్యాలి. కళాశాల కు కావలసిన మౌలిక వసతుల కల్పించడం ప్రాధాన్యత ప్రకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.




## బెజ్జంకి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ

**-జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ...**

**సిద్దిపేట జిల్లా డిసెంబర్ 23, ( మన వార్తా ప్రతినిధి )** బెజ్జంకి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నిఅటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ ల్యాబ్ టెక్నీషియన్, ఎంపిఎచ్ ఓ, అటెండర్ సంతకాల చేయలేదని ఆరా తియ్యగా ల్యాబ్ టెక్నీషియన్, ఎంపిఎచ్ ఓ సెలవులో ఉన్నారని అటెండర్ రాత్రి సమయాల్లో డ్యూటీ చేస్తారని మెడికల్ ఆఫీసర్ కలెక్టర్ కి తెలపగా లీవ్ లెటర్ చెక్ చేశారు. రిజిస్టర్ లో ఎవరెవరు ఎన్ని సెలవులు వాడుకున్నారో లెక్కించి బలమైన కారణం ఉంటే లీవ్ లెటర్ పెట్టీ పై అధికారి అనుమతి తర్వాతే సెలవు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ రోజు వారిగా 24/7 పి ఎచ్ సి కావున ప్రతి ఒక్క రోగి వివరాలను రిజిస్టర్ లో రాయాలని మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ సిబ్బందిని ఆదేశించారు. నిపి ఎచ్ సి కి వచ్చిన రోగులతో మాట్లాడుతూ.. తీవ్ర మైన చలి వల్ల షుగర్, బీపీ వ్యాధులు రాకుండా డాక్టర్ ఇచ్చిన సలహాలు సూచనలు మందులు వాడాలని, అన్నం తినడం తగ్గించాలని రాగి జావా, పండ్లు తినాలని, క్యారెట్, బీట్రూట్ వంటి పోషక విలువలు గల పదార్థాలను తినాలని నీరు ఎక్కువగా తాగాలని తెలిపారు.



## చిన్నకోడురు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ను సందర్శించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 23, ( మన వార్త ప్రతినిధి )** చిన్నకోడూర్ మండలం కస్తూరిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొత్తగా ఈ సంవత్సరం లో ప్లే స్కూల్ లో ఎంపిక చేసి పిల్లలకు ఆడుకోడానికి అందించిన ఆట వస్తువులను, ఎలా ఉన్నాయి బాగా ఆడుకుంటున్నారా అని పిల్లలతో ఆప్యాయంగా పలకరించారు. అన్ని ఆట వస్తువులతో పిల్లలను ఆడించాలని వస్తువుల నాణ్యత గూర్చి ప్రిన్సిపల్ తో ఆరా తీశారు. పిల్లలు చాలా బాగా ఆడుకుంటున్నారని తినడం సైతం తరగతిలోనే తింటున్నారని కలెక్టర్ కి తెలిపారు. పాఠశాల ప్రాంగణం మొత్తం కలియ తిరిగారు. పాఠశాల వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. వంట గదికి ఆహార పదార్థాలను తనికి చేశారు. అన్నం, పాలకూర పప్పు చేసినట్లు వంట సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. రోజు కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని పిల్లలకు రుచికరంగా వండాలని సిబ్బంది నీ ఆదేశించారు. కిచెన్ గార్డెన్ ను పరిశీలించారు. పిల్లలకు ఆకుకూరలతో ఎక్కువ పోషకాలు అందుతాయని తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో జామ, బత్తాయి లాంటి చెట్లు పెట్టాలని తెలిపారు. చిన్న పిల్లల ఉదయం సున్నితంగా ఉంటుందని వారికి ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు నేర్చుకుంటారని తెలిపారు. రోజు వార్త పత్రికలు చదవాలని, చదువు ఆటలు బాగా ఆడాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలు వెళ్లకుండా గ్రామస్థులతో ఒప్పించి పాఠశాల వాతావరణం ఒక కార్పొరేట్ స్థాయి గా తీర్చిదిద్దిన ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి అభినందించారు. ఇలాగే పాఠశాలను మరింత అభివృద్ధిలోకి తేవాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలకు అదనపు గదులు కావాలని అడగ్గా తప్పకుండా శాంక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చారు.



## రైతులకు స్పింకార్లు, డ్రిప్, సబ్సిడీ పరికరాలు అందించాలి



**సిద్దిపేట జిల్లా డిసెంబర్ 23, ( మన వార్త ప్రతినిధి )**జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా, రైతు రక్షణ వేదిక, అందె డెవలప్మెంట్ ట్రస్ట్, గ్రామ పంచాయతీ సర్పంచ్ఆధ్వర్యంలో మిరుదొడ్డి మండల కేంద్రములో వ్యవసాయ అధికారి మల్లేశం, ను కలసి,వ్యవసాయరంగా సమస్యలపై కలసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర అందించి మార్కెట్ సౌకర్యం కల్పించి, రైతులకు సేంద్రియ వ్యవసాయం పైన సరైన అవగాహన కల్పించి, చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించి సేంద్రియ వ్యవసాయ విధానాలను పెంపొందించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడారి యాదగిరి, రైతు రక్షణ వేదిక అధ్యక్షులు అందే ప్రవీణ్,అందె గ్రామ అభివృద్ధి ట్రస్ట్ సభ్యులు వారల రాజుకుమార్,సంతోష్ కుమార్,గ్రామ ఉపసర్పంచ్ మాట్ల పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**-అల్వాల్ పీహెచ్సీ ఎదుట తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ధర్నా...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,డిసెంబర్ 23 మన వార్త :** ఆశా వర్కర్లపై ఆన్‌లైన్ పనుల పేరుతో జరుగుతున్న వేధింపులు ఆపాలని, లెప్రసీతో పాటు ఇతర సర్వేలకు సంబంధించిన పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో అల్వాల్ పీహెచ్సీ ఎదుట ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు.నిఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ కోమలత మాట్లాడుతూ. డిసెంబర్ 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన లెప్రసీ సర్వేకు అదనంగా పారితోషికం చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ తదితర సర్వేలకు సంబంధించిన బిల్లులు ఇప్పటివరకు విడుదల కాకపోవడం ఆశా కార్యకర్తలను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు.నిఆరోగ్యశాఖ అధికారులు లెప్రసీ సర్వే చేయాలని ఆదేశిస్తున్నప్పటికీ, సర్వేలకు సంబంధించిన డబ్బుల విషయంలో స్పష్టత లేకపోవడం వల్ల ఆశాలు మరోసారి వెట్టి చాకిరికి గురయ్యే పరిస్థితి నెలకొందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు లెప్రసీ సర్వే పారితోషికాలపై తక్షణమే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, బాలానగర్ పీహెచ్సీ పరిధిలోని ఆశాలకు అక్టోబర్ నెల జీతం వెంటనే చెల్లించాలని, సర్వేలకు సంబంధించిన అవసరమైన మెటీరియల్ అందించాలని, దుర్భాషలాడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసి, లెప్రసీ సర్వేకు అదనపు నిధులు కేటాయించే వరకు సర్వే పనులు చేయలేమని స్పష్టం చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో అల్వాల్ పీహెచ్సీ పరిధిలోని ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ న్యాయమైన డిమాండ్లను గళమెత్తారు.



## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు



**సిద్దిపేట జిల్లా,డిసెంబర్ 23,( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ )నుండి (ఎఫ్ ) 22 (2) (ఏ) & ( బి), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నో ఐఎక్స్ ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం,తేది 24-12-2025 ఉదయం 6:00 నుండి 08-01-2026 ఉదయం 6 గంటల వరకు ఆమలులో ఉంటుంది.కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వాళ్ల పై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించడమైనది.సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు తేదీ: 24-12-2025 ఉదయం 6 గంటల నుండి తేదీ: 08-01-2026 ఉదయం 6 గంటల వరకు ఆమలులో ఉంటుంది.సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 డి బి (ఏ), 45 డి బి(ఏ), 65 డి బి (ఏ), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ & కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించదమైనది. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వాళ్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పై నిబంధనలు ఉల్లంఘించిన వాళ్ల పై సెక్షన్ 223 బి ఎన్ ఎస్ , సెక్షన్ 70(ఏ), 70(బి) 70 సీ, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయడమైనది.

## సిద్దిపేట శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ నిరూల్స్ అవగాహన సదస్సు



**సిద్దిపేట జిల్లా డిసెంబర్ 23, ( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట సిపి,ఆదేశానుసారం సిద్దిపేట పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ టెక్నో కరికలం బ్రాంచ్, విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ ఎస్ ఐ.విజయభాస్కర్, ట్రాఫిక్ రూల్స్ రోడ్ సేఫ్టీ మైనర్ వెహికల్ నడపడం వల్ల జరిగే ప్రమాదాలు వాటికి విధించే శిక్షలు, రాంగ్ రూట్లో బండి నడపడం, మద్యం సేవించి బండి నడపడం రోడ్డు దాటేటప్పుడు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాలు గురించి విద్యార్థులకు వివరించి చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజిరెడ్డి, ట్రాఫిక్ కానిస్టేబుల్ అనిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అధ్యాపకులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలను గౌరవించాలి

**-బ.సా.అ.మహారాష్ట్ర అధ్యక్షుడు నాగెల్ల దేవానంద్...**

**మన వార్త ప్రతినిధి ముస్తాబాద్:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడు నాగేల్ల దేవానంద్ తెలుగు మాదిగ మహాసంఘం ముంబాయి వారి కార్యాలయం కోసం యాభైవేల రూపాయలు విరాళం అందజేశారు. ఆదివారం రాత్రి ముంబాయి లోని దాదర్ లో గల దేవరాజ్ హాల్ లో జరిగిన తెలుగు మాదిగ మహా సంఘం ముంబాయి వారి 11వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అద్యక్షుడు నాగెల్ల దేవానంద్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రతి కులం దేనికదే ఒక ప్రత్యేకమైనదని,ప్రతీ కులం ఒక కుల వృత్తితో ఒకరికి ఒకరు తోడై ఉంటారన్నారు.ప్రతి కులం మరోక కులంతో అనుభందం కలిగి ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరూ తమ కులాన్ని ప్రేమిస్తూనే మన సోదర కులాలను (అన్ని వర్గాల ప్రజలను) గౌరవించాలన్నారు. తెలుగు మాదిగ మహ సంఘం ముంబాయి వారు చాలా సంవత్సరాల నుండి ఒక స్వంత కార్యాలయం కావాలనే తపనలో ఉన్నామని దానికి సంస్థ వద్ద ఉన్న డబ్బులు సరిపోవు దాతలు ముందుకు రావాలని కోరగా నా వంతు సహాయం కింద యాభైవేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు.నిఇదే స్ఫూర్తిగా తీసుకున్న తెడ్డు బాబు పోచన్న,జోగు రాజలింగం ఇరువురు యాభై , యాభై వేలు ప్రకటించారని పేర్కొన్నారు.మరి కొందరు కూడా తమకు తోచిన విదంగా విరాళాలను ప్రకటించారని తెలిపారు.నినూతన క్యాలెండర్ ఆవిష్కరణనిప్రతి సంవత్సరం మాదిరిగానే 2026 సంవత్సరం క్యాలెండర్ లను దేవానంద్ తో పాటు వేదిక పైన ఉన్న పెద్దల సమక్షంలో ఆవిష్కరణ చేసి సభలో పాల్గొన్న ప్రతిఒక్కరికి నూతన సంవత్సర క్యాలెండర్ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నిఈ సభకు మాదిగ మహా సంఘం పౌండర్ మెంబర్ కొమ్ము రంగరాజు అద్యక్షత వహించి ప్రసంగించారు.కులం ఐక్యత కోసం పటిష్టత కోసం నేటి యువత, విద్యావంతులు, వ్యాపార రంగంలో ఉన్నవారు తప్పకుండా కృషి చేయాలన్నారు.సంస్థ మరో పౌండర్ మెంబర్ ,సీనియర్ అడ్వయిజర్ నల్లా మల్లికార్జున్ రావు మాట్లాడుతూ మాదిగలు అంటే మహా ఆదిగలని పురాణ ఇతిహాసల ప్రకారం కూడా మహా ఆదిగలకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు.నేటి సమాజంలో అందరూ విద్యావంతులు అవడం మారుతున్న సామాజిక పరిస్థితుల వలన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం వలననే అనేక మార్పులు జరిగాయన్నారు.నిసమిష్టిగా కలిసి పనిచేయడం వారి సమస్యల పట్ల స్పందించి తగిన ప్రోత్సాహం ఇవ్వడమే మా ప్రధాన ఎజెండా అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ అడ్వయిజర్ తెడ్డు బాబు రాజన్న,కోశాదికారి గంగడోల్ల రాజారామ్, ఉపాధ్యక్షులు ఏనుగంటి నరేంద్ర , ఉపకోశాదికారి మేకలబాబు,కోర్ కమిటీ సభ్యులు నల్లూరి బాబు,జోగు రాజలింగం,తెడ్డు బాబు పోచన్న,దేవేంద్ర ఉల్లేగా, మనిబాబు,చెప్యాల బాబు, సంజయ్ యేమల,రమేశ్ విలేపార్లే తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ అధికారులతో జూమ్ సమావేశం : జిల్లా కలెక్టర్ కె. హైమావతి




**సిద్దిపేట జిల్లా డిసెంబర్ 23, ( మన వార్త ప్రతినిధి)**మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని తహసిల్దార్లు, ఎన్నికల బిఎల్ఓ, ఇతర రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ గూర్చి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూనిడిసెంబర్ 31 లోపు ఎలక్టోరల్ రోల్ మ్యాపింగ్ 100 శాతం పూర్తి చెయ్యాలని బిఎల్ఓ లను ఆదేశించారు. సూపర్ వైజర్ లు ఎల్లపుడు బిఎల్ఓ పని తీరును మానిటర్ చెయ్యాలి. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సూపర్ వైజర్లు, బూతు స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. అన్ని మండలాలలోని మ్యాపింగ్ ప్రక్రియ యుద్ధ ప్రాతిపదకనా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ లను ఆదేశించారు.


## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలి...

**-సర్పంచ్ సంతోషా నవీన్ కుమార్...**

**చిన్న శంకరంపేట డిసెంబర్ 23 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామ సర్పంచ్ గా సంతోష్ నవీన్ కుమార్ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా రాజకీయంలోకి రావడం జరిగిందని ప్రజలు ఎంతో నమ్మకంతో సర్పంచ్ గా గెలిపించి బాధ్యతలు అప్ప చెప్పడం జరిగిందని ప్రజల నమ్మకాన్ని మమ్ము చేయకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలను అన్నిటిని కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు రావడం జరిగిందని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు, ముఖ్యంగా యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని, మహిళల అభివృద్ధి కోసం ముందుంటు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



## గన్నేవారిపల్లె గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



**-సర్పంచ్ రేసుగు రఘు...**

**మన వార్త ప్రతినిధి ముస్తాబాద్:**-రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామ సర్పంచులు,వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు యువతకు అవకాశం కల్పించారు. అందరూ విద్యావంతులు కావడం శుభపరిణామం మండలలోని గన్నేవారిపల్లె గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్,వార్డ్ సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అక్కడే ఏర్పాటు చేసిన వేదిక పై ఆశీనులై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం తో గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో పార్టీలకు,కుల మతాలకతీతంగా పని చేస్తామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గం వివరాలు గ్రామ సర్పంచ్ రేసు రఘు. ఉప సర్పంచ్ కోదాటి రాజు. వార్డు సభ్యులు లను సన్మానించారు. వ్యక్తిగత కారణాలకు పోకుండా అందరు కలిసి ఊరిని అభివృద్ధి పథంలో నడిపించాలని పాలకవర్గాన్ని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి,గ్రామ కార్యదర్శి,గ్రామ ప్రజలు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ ను తనిఖీ చేసిన అధికారులు...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 23 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో 108 అంబులెన్స్ ను ప్రోగ్రాం మేనేజర్ సంపత్ కుమార్ ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్ తనిఖీ చేశారు, అంబులెన్స్ లేని రికార్డులు మందుల నిల్వలు వైద్య 10 పరికరాల పనితీరుపై క్షుణ్ణంగా పరిశీలించారు అత్యవసర సమయాల్లో ప్రాణాపాయం కలగకుండా పరికరాలు సిద్ధంగా ఉండాలని సిబ్బందికి సూచించారు 108 సేవలు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండాలని విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని వారు ఆదేశించారు. ఎప్పుడు మందులు నిల్వ ఉంచుకోవాలని అత్యవసర సేవలు అందిస్తూ, పేషంట్లకు వైద్య సేవలు అందించాలని పేషంట్ల పట్ల మర్యాదగా ఉంటూ వారి ప్రాణాలను కాపాడే విధంగా చూసుకోవాలని వారు 108 సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ రవికుమార్, ప్రోగ్రాం మేనేజర్ సంపత్ కుమార్, పాయిలెట్ విజయకుమార్ ఈఎంటి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ జైలు శిక్ష

**-మద్యం సేవించి వాహనాలు నడిపిన (06) మందికి 51,000/- జరిమానా...**

**గజ్వేల్ డిసెంబర్ 23 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 08 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు గజ్వేల్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సి. మనివీర్, గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి (06) మందికి 51, 000/- రూపాయల జరిమానా(02) వ్యక్తులకు జైలు శిక్ష, ఒకరికి 02 రోజులు, ఒకరికి 01 రోజు జైలు శిక్ష విధించారునిఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూలినిరోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. యం.



## ఘనంగా అయ్యప్ప దేవాలయ పుష్కర బ్రహ్మోత్సవాలు...



**-సహస్ర కలశాభిషేకం స్వర్ణాభిషేకం నిర్వహించిన...**

**భక్తులు, రామాయంపేట డిసెంబర్ 23 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మండల కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ పుష్కర బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుండి నేటి వరకు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు, నేడు చివరి రోజు స్వామివారికి సహస్ర కళాశాభిషేకం, సుదర్శన హోమం, గాయత్రి హోమం, గణపతి హోమం, తో పాటు స్వామివారికి కుంబాభిషేకం, స్వర్ణాభిషేకం, తదితర కార్యక్రమాలను గురుస్వామి పల్లె జితేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దాతల సహకారంతో స్వామివారికి స్వర్ణాభిషేకం నిర్వహించారు, ఈ సందర్భంగా గురుస్వామి మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ మాట్లాడుతూ మూడు రోజులపాటు రామయంపేటలో వెలిసిన హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ పుష్కర బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఉత్సవాలకు రామాయంపేట ప్రజలతోపాటు పరిసర ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడం జరిగిందని, స్వామివారి కృప కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఉత్సవాలను మూడు రోజులపాటు నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**-మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్...**

**బెజ్జంకి,డిసెంబర్ 22( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని వడ్లూరు, బేగంపేట దాచారం, బెజ్జంకి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతినీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలకు హాజరైన సర్పంచ్ సుజాత మల్లేష్ గౌడ్...



**నార్సింగి డిసెంబర్ 23 ని( మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండలం కేంద్రంలోని బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ రూబెన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఆకుల సుజాత మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరై గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నిఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో సమైక్యత, సౌహార్దం పెంపొందించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని, అన్ని వర్గాల ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఏసుక్రీస్తు సజీవమైన వాక్యంతో ఆధ్యాత్మిక వాతావరణంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా కొనసాగాయి. అని పేర్కొన్నారునిఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, స్థానికులతో పాటు సమీప గ్రామాల విశ్వాసులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి



**మంచిర్యాల, డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి):**రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతె కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మంగళవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, దేశానికి అన్నం పెట్టే రైతు నేడు తీవ్ర ఆర్థిక, సామాజిక సంక్షోభంలో ఉన్నాడన్నారు. సాగు పెట్టుబడులు పెరగడం, పంటలకు గిట్టుబాటు ధరలు రాకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు, అప్పుల భారం ఒకవైపు ఉండగా, మరోవైపు దళారీ వ్యవస్థ రైతు శ్రమను దోచుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు పండించిన పంటకు న్యాయమైన ధర లభించకుండా మధ్యవర్తులు, దళారులు అధిక లాభాలు పొందుతున్నారన్నారు. ఈ అన్యాయ పరిస్థితిని అరికట్టకపోతే రైతు భవిష్యత్తు మరింత అంధకారమవుతుందన్నారు. అందువల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ క్రింది అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పంటలకు కనీస మద్దతు ధరలను చట్టబద్ధం చేయాలని, దళారీ వ్యవస్థను కట్టడి చేసి రైతు–ప్రభుత్వం మధ్య నేరుగా కొనుగోలు విధానాన్ని అమలు చేయాలని, వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో పారదర్శకతను పెంచాలని, పంట నష్టాలకు పూర్తి స్థాయి పరిహారం అందించాలని, రైతు రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, గోదాములు, కోల్డ్ స్టోరేజ్, రవాణా సదుపాయాలు విస్తరించాలని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, దేశం అభివృద్ధి చెందుతుందని, రైతుల సమస్యలను ప్రజా ప్రయోజనాల కోణంలో పరిగణించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలను కోరారు. సమావేశంలో గొడిశెల గురువయ్య, గూడుపు అప్పారావులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవాళికి శాంతి మార్గాన్ని చూపిన ఏసుక్రీస్తు

**-పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్నిశ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...**

**మందమర్రి, డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి):**ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు శాంతి మార్గాన్ని చూపించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ మాట్లాడుతూ, ప్రపంచ మానవళికి శాంతి మార్గాన్ని చూపిన ఏసుక్రీస్తు శత్రువుని ప్రేమించాలని, ఏ పరిష్కారమైన శాంతితోనే పరిష్కారం కనబడుతుందని తెలిపారు. అన్ని మతాలను గౌరవించాలనే ఉద్దేశంతో పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు వివిధ క్రిస్మస్ పండుగ వేషాధారణలతో అలరించి, క్రిస్మస్ పాటలపై నృత్యాలు చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కేక్ కట్ చేయించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంను నిర్వహించినందుకునివీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య,చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల. సునీత, తిరుమల నిప్రీ ప్రైమరి ఉపాధ్యాయులు హెప్సిబా, సునీతా, మంగ దేవి, లావణ్య, విద్యార్థులునితదితరులు పాల్గొన్నారు.



## భీరావుపల్లిలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు...



**నార్సింగి డిసెంబర్ 23 ( మన వార్త ప్రతినిధి)**మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని భీశీరావుపల్లి గ్రామంలో నావీ సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, HDFC బ్యాంక్ పరివర్తన్ కార్యక్రమం సహకారంతో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల అవగాహన కోసం వ్యవసాయం, పంటల నిర్వహణ, మైక్రో న్యూట్రియెంట్స్‌పై క్విజ్ కార్యక్రమాలు నిర్వహించారు విజేత మాజీ వార్డ్ మెంబర్ బోయినిభూషణం కు నూతన సర్పంచ్ కిష్టజనార్ధన్, ఉప సర్పంచ్ మనోహర్, బహుమతి అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, కిష్ట జనార్ధన్, ఉప సర్పంచ్ మనోహర్ ను సేహగల్ ఫౌండేషన్ అధికారులు మణిదీప్, విజయ కుమారి, సన్మానించారు. గ్రామ రైతులు, రైతు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 50 శాతం సీలింగ్ రిజర్వేషన్లు ఎత్తివేయాలి

**-అంబేద్కర్ విగ్రహానికి వినతి...**

**మంచిర్యాల, డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం 50 శాతం సీలింగ్ రిజర్వేషన్లు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ, జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం



జిల్లాలోని శ్రీరాంపూర్ సీసీ కార్నర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా మేము ఎంతో మాకంత వాటాకై ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో 50 శాతం రిజర్వేషన్ల దాటొద్దని తీర్పును బూచిగా చూపిస్తుందని, రాజ్యాంగంలో ఎక్కడ 50 శాతం రిజర్వేషన్లు దాటరాదని లేదని అన్నారు. సుప్రీంకోర్టు జడ్జీలు నలుగురు కలిసి తీసుకున్న నిర్ణయం మాత్రమే అని తెలిపారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లతో 50 శాతం సీలింగ్ దాటిందిని, దానికి ఏ సీలింగ్ అడ్డురాదని, రాజ్యాంగ సవరణ ద్వారా 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి విద్యా, ఉద్యోగ , స్థానిక సంస్థలలో, చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈనికార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జల్లి వెంకటయ్య, శాఖపూడి భీమ్ సేన్ , చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, రామగిరి రాజన్న చారి, ధర్మాజీ మల్లేష్, చెలిమెల అంజయ్య, వేముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని మరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన రెవెన్యూ అధికారులు...



**నార్సింగి డిసెంబర్ 23 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగ్ మండల తాసిల్దార్ కార్యాలయంలో 7వ చిన్న నీటి వనరుల గణన మరియు 2వ జలాశయాల గణన 2023-24 సర్వే చేపట్టుటకు ఎన్యుమరేటర్లకి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ శ్రీకాంత్ , మండల ప్రణాళిక గణాంకా అధికారి మల్లేశం మరియు ఎన్యుమరేటర్లు హాజరయ్యారు. తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇట్టి ప్రభుత్వ గణన మూలంగా ప్రభుత్వంనకు నీటి వనరుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకు మరియు ఉచిత విద్యుత్తు, యూరియా సరఫరా వంటి పథకాలు చేపట్టుటకు ఇట్టి గణన తప్పనిసరి అని, కావున గ్రామంలోకి ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు రైతులు సహకరించాలని ఆయన కోరారు.

# అమరుల ఆశయాలను సాధిద్దాం



**-12వ వర్థంతిలో భద్రయ్యకు సిపిఐ నివాళి...**

**-సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు...**

**మధిర డిసెంబర్ 23( మన వార్త):** నిజాం నిరంకుశపాలన, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా మట్టి మనుషులు సాగించి అమరులైన అమరుల ఆశయాలను సాధిద్దామని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని గోవిందాపురం(ఎల్), బోనకల్లలో సిపిఐ సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు తమ్మారపు భద్రయ్య 12వ వర్థంతిలో ఆయన స్థూపానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గోవిందాపురం (ఎల్) ఉద్యమ కేంద్రంగా ప్రజ్వలించిందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, కమ్యూనిస్టు సీనియర్ నాయకులు తమ్మారపు గోవిందు, తమ్మారపు మస్తాన్ల అడుగు జాడల్లో మల్లెల వెంకటేశ్వర్లు నాయకత్వంలో సాయుధ దళంలో తుపాకి రజకార్ల, జాగీందార్లకు ఎదురు నిలిచదని అన్నారు. తెలంగాణలో ఉ వ్వెత్తున ఎగిసిన సాయుధ పోరాటానికి నిజాం రాజు తలొగ్గి హైదరాబాద్ విడిచి వెళ్లడన్నారు. నాడు కమ్యూనిస్టులపై నిషేధం విధించడంతో మూడేళ్లపాటు అజ్ఞాతంలోకి వెళ్లడం జరిగిందన్నారు. నిషేధ అనంతరం కమ్యూనిస్టు ఉద్యమాల్లో కీలక భూమిక షోషించరన్నారు. ఈ కార్యక్రమంలో భద్రయ్య కుటుంబ సభ్యులు, సిపిఐ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయానికి ద్వారం: న్యాయస్థానం

**మంచిర్యాల, డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి):** ప్రజాస్వామ్య దేశంలో న్యాయం ప్రతి పౌరుడి హక్కు మాత్రమే కాదు, సమాజ సమతుల్యతకు ఆధారం కూడా. అన్యాయం జరిగినప్పుడు దానికి పరిష్కారం చూపే అత్యున్నత వేదిక కోర్టు.




కాబట్టి కోర్టును ఎవరు ఆశ్రయించవచ్చు అనే అవగాహన ప్రతి పౌరుడికీ అవసరం. తనకు జరిగిన అన్యాయంపై న్యాయం కోరే బాధిత వ్యక్తి కోర్టును ఆశ్రయించవచ్చు. జీవితం, స్వేచ్ఛ, ఆస్తి, గౌరవం వంటి హక్కులు భంగం చేయబడ్డాయని భావించినప్పుడు, చట్టపరమైన మార్గంలో కోర్టు తలుపు తట్టే హక్కు అతనికి ఉంది. ఇది భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన మౌలిక హక్కు.నిబాధితుడు చిన్నవాడు, అనారోగ్యంతో ఉన్నవాడు లేదా స్వయంగా న్యాయస్థానానికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నప్పుడు, అతని తల్లిదండ్రులు, సంరక్షకులు లేదా కుటుంబ సభ్యులు అతని తరఫున కోర్టును ఆశ్రయించవచ్చు. ఈ విధానం బలహీన వర్గాలకు న్యాయవ్యవస్థ అందుబాటులో ఉ ండేలా చేస్తుంది. వ్యక్తిగత ప్రయోజనం కాకుండా సమాజ హితం దృష్టిలో ఉంచుకొని కూడా కోర్టును ఆశ్రయించవచ్చు. ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిఐఎల్) ద్వారా ఏ పౌరుడైనా ప్రజలకు సంబంధించిన సమస్యలను కోర్టు దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఉంది. పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, మానవ హక్కుల ఉల్లంఘనల వంటి అంశాల్లో పిఐఎల్ లు న్యాయవ్యవస్థను మరింత ప్రజలకు దగ్గర చేశాయి.నిఅలాగే సంస్థలు, సంఘాలు, కంపెనీలు తమ చట్టబద్ధ హక్కుల పరిరక్షణ కోసం కోర్టును ఆశ్రయించవచ్చు. ప్రజాప్రయోజనానికి సంబంధించిన విషయాల్లో అవసరమైతే ప్రభుత్వాలు కూడా కోర్టును ఆశ్రయించి న్యాయపరమైన నిర్ణయాలు పొందవచ్చు.నికొన్ని సందర్భాల్లో ప్రజలకు తీవ్ర ప్రభావం చూపే అంశాలు వెలుగులోకి వచ్చినప్పుడు, కోర్టు స్వయంప్రేరితంగా (సూ మోటు) కేసును స్వీకరించి విచారణ చేపట్టగలదు. ఇది న్యాయవ్యవస్థకు ఉన్న బాధ్యతాభావాన్ని ప్రతిబింబిస్తుంది.నిమొత్తంగా, కోర్టు న్యాయానికి ఆలయం లాంటిది. ప్రతి పౌరుడు తన హక్కులపై అవగాహన పెంచుకుని, అన్యాయం జరిగినప్పుడు భయపడకుండా కోర్టును ఆశ్రయించడమే నిజమైన ప్రజాస్వామ్య విజయానికి సంకేతం.నినిఅడ్వకేట్ రాజలింగు మోతె, ట్రైన్డ్ మీడియేటర్, మంచిర్యాల

## రమేష్ కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆర్థిక సహాయం



**వెంకటాపూర్ రామప్ప డిసెంబర్23 మన వార్త ప్రతినిధి** చక్రవర్తి పల్లె గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త అయినటువంటి విజయగిరి. రమేష్ బార్య విజయగిరి. స్వరూప నిన్న సాయత్రం అనారోగ్యం తో మరణించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుదీతిని తెలుపుతూ, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కలసి వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా 11,000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బానోత్ . అరుణ ఉ పసర్పంచ్,గౌడ సర్వేశ0 , తోట. సాంబయ్య, కందారపు వీరస్వామి, దొడ్ల సాంబయ్య, కందారపు సతీష్, తీగల రాజేశ్వరరావు, మాందాటి జనార్ధన్, మాందాటి భాస్కర్, రెడ్డి తిరుపతి, తోట తిరుపతి, తోటరాజు, ఇనుగాల రాజు, గుటోజు అశోక్, అల్లి. తిరుపతి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# కేవికే లో రైతు దినోత్సవం..

**జమ్మికుంట, డిసెంబర్ 23( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం లో మంగళవారం కిసాన్ దివస్ (రైతు దినోత్సవం) ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గా జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచి, ఆహార భద్రతను నిరంతరం కాపాడుతున్నారని చెప్పారు.




విత్తనం నాటడం నుంచి మొదలుకొని పంట కోత వరకు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ, కష్టపడి పనిచేసే రైతుల సేవలను గుర్తించి గౌరవించడమే కిసాన్ దివస్ యొక్క ప్రధాన ఉ ద్దేశ్యం అని తెలిపారు కిసాన్ దివస్ 2025 సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆదాయం పెంపు, ఆధునిక సాంకేతికత వినియోగం,సుస్థిర వ్యవసాయం, నీటి వనరుల సమర్థ వినియోగం, పంట బీమా, మార్కెటింగ్ సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయని చెప్పారు.నిఅదేవిధంగా కేవీకే ప్రధాన కార్యదర్శి పి. విజయ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులు సాంకేతికత ను వినియోగించుకుంటూ ఖర్చు తక్కువ పద్ధతులను అవలంబిస్తూ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. గో ఆధారిత వ్యవసాయం ప్రతి ఒక్క రైతు చేపట్టాలని కోరారు.నిఆనంతరం జమ్మికుంట కేవీకే సీనియర్ శాస్త్ర వేత్త ఎన్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి జీవితాంతం కృషి చేసిన భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని, అలాగే వికాసిత్ భారత్ రోజ్ గార్ మరియు ఆజీవికా మిషన్ చట్టం యొక్క ప్రధాన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమానికి నాచురల్ ఫార్మింగ్ అధికారులు, కేవికే శాస్త్రవేత్తలు, రైతులు, మహిళా రైతులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులతో సమావేశం



**వాజేడు డిసెంబర్ 23 మనవార్త** ఎజీఎచ్ఎస్ పెద్ద గొల్లగూడెంలొ జరిగిన పీస్ లెవెల్ కాంప్లెక్స్ కీ ఎఎంఓ శ్యాంసుందర్ రెడ్డి,మండల విద్య శాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎఎంఓ మాట్లాడుతూ ఉడిస్ ప్లస్ , ఎఫ్ఎల్ఎన్,వర్క్ బుక్ ప్రాక్టీస్, 100 శాతం టీచర్ అటెండెన్స్, మూడో తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి చివర లేదా మార్చి నెలలో అన్ని యాజమాన్యాలు కామన్ టెస్ట్ నిర్వహించబడుతుంది. స్కెర్ట్ వెబ్సైట్లో మార్క్ టెస్ట్ పేపర్లు డౌన్లోడ్ చేసి ప్రింట్ అవుట్ తీసుకొని పిల్లలకు ఎగ్జామ్ పెట్టాలని సూచించడం జరిగింది. కాంప్లెక్స్ మీటింగ్లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కేశవరావు,మండల కాంప్లెక్స్ ఆర్ పి జయేందర్, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు...



**-పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చెరుకు...**

**చేగుంట డిసెంబర్ 23( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం వల్లభాపూర్ గ్రామంలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 40 మంది కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువాలే సి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం అనేది పెరుగుతుందని దానికి నిదర్శనమే ఈ చేరికలని ఆయన తెలిపారు ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యమని నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆయన అన్నారు. అనంతరం వల్లభాపూర్ గ్రామాన్ని నార్సింగి మండలంలో కలపాలని గ్రామస్తులు ఆయనకు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కేశవులు, తోపాటు నూతనంగా పార్టీలో చేరిన నేనావత్ గోపి, సక్రు నాయక్, నర్సింలు, రాజు, రవీందర్, భాస్కర్, కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీ తరపున గెలిచిన ప్రజాప్రతినిధులకు సన్మానం...

**ఇల్లంతకుంట,డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని ముస్కాన్‌పేట గ్రామంలో రెండో విడత



గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరపున విజయం సాధించి సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన ఉ పసర్పంచ్,వార్డు సభ్యులను మంగళవారం బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ పార్టీకి చెందిన ముస్కాన్‌పేట గ్రామ ఉపసర్పంచ్ దాసరి లావణ్య□శ్రీనివాస్‌తో పాటు వార్డు సభ్యులు ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి,సామ రమ శంకర్,ఎలుక రేణుక కనుకయ్యలను ఈ సందర్భంగా అభినందించారు. ప్రజల నమ్మకమే మూలధనంగా గ్రామ అభివృద్ధి దిశగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు పినికాశి అనిల్,గ్రామ బూత్ అధ్యక్షులు శిరవేణి అంజి,సారా రాజు,తుమ్మనపల్లి కమలాకర్ రావు,బీజేపీ కార్యకర్తలు ఎల్లయ్య,శ్రీనివాస్,నరసయ్య,రాజయ్య,మల్లయ్య,పరశురాం,వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా నాలుగు రోజులు మార్కెట్ కు సెలవులు..




**జమ్మికుంట, డిసెంబర్ 23( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పత్తి మార్కెట్ కు వరుసగా నాలుగు రోజుల పాటు సెలవులు వున్నట్లు వ్యవసాయ నిమార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం తెలిపారు.ని25 వ తేదీన క్రిస్టమస్ పండుగ, 26వ తేదిన బాక్సింగ్ డే ప్రభుత్వ సెలవు, 27 శనివారము వారాంతపు మార్కెట్ యార్డుకు సెలవు,28 ఆదివారము సాధారణ సెలవు వున్నట్లు తెలిపారు. తిరిగి 29 సోమవారము రోజున మార్కెట్ పున: ప్రారంభమవుతుందని రైతులకు, అడ్తి,ఖరీదు వ్యాపారస్తులు, గుమస్తాలకు, దాడువాయిలకు,హమాలీ కార్మికులకు తెలిపారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సెలవు రోజులలో తమ సరుకులను మార్కెట్ యార్డుకు తరలించవద్దని కోరారు.

# అనుకున్న సమయానికి మేడారం పనులన్నీ పూర్తి చేస్తాం

**-తాత్కాలిక పనులు కాకుండా శ్వాశత పనులను చేపట్టాం...**
**-200 సంవత్సరాలు చెక్కుచెదరకుండా అమ్మవార్ల పునరుద్ధరణ పనులు...**
**-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...**

**తాడ్వాయి డిసెంబర్ 23 మనవార్త** మేడారం జాతర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులు




రెండు వందల సంవత్సరాల కాలం పాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేస్తున్నామని, అనుకున్న సమయానికి అన్ని పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మొక్కిన మొక్కులు తీర్చే తల్లులను దర్శించుకోవడానికి మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు మేడారం చేరుకొని అమ్మవార్ల దీవెనలు పొందుతున్నారని తెలిపారు. మంగళవారం రాష్ట్రమంత్రి ధనుసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., రాబోయే తరాల వారికి అమ్మవార్ల చరిత్రలు తెలిసే విధంగా శిల్పాలను ఏర్పాటు చేస్తున్నామని, స్వస్తిక్ ఏర్పాటు విషయంలో గిరిజనుల సాంప్రదాయ ప్రకారంగా ఏర్పాటు చేస్తున్నామని దీనిపై ఎవరు రాద్ధాంతం చేయవద్దని కోరారు. పకృతి దైవాలుగా భావించి సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గొట్టు ,గోత్రాల ప్రకారం పనులు చేస్తున్నామని, తామంతా ఒక టీం గా పనిచేస్తూ జాతరను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మహా జాతరను పురస్కరించుకొని ప్రతి గడప గడప నుండి భక్తులు వచ్చి అమ్మవార్ల దీవెనలు పొందాలని కోరుతూ, జాతర విశిష్టతపై పాత్రికేయులు సైతం ప్రచారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ మహా జాతరను పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి కోట్లాది రూపాయలతో పనులు చేపట్టడం అర్హించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కందికట్కూర్ నూతన పాలకవర్గానికి గొల్ల కురుమ సంఘం ఘన సన్మానం...



**ఇల్లంతకుంట,డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చింతలపల్లి విజయమ్మతో పాటు ఉపసర్పంచ్ అజయ్,వార్డు సభ్యులను గొల్ల కురుమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయమ్మను గొంగడితో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల నమ్మకమే మూలధనంగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. అలాగే వార్డు సభ్యుడిగా గెలుపొందిన భూమల్ల ప్రశాంత్ కురుమను కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమర్ గౌడ్,యాదవ సంఘం అధ్యక్షుడు నక్క వెంకటి,ఉపాధ్యక్షుడు ఐలయ్యతో పాటు గొల్ల కురుమ సంఘం సభ్యులు భూమల్ల చిన్న మల్లయ్య,ఎల్లయ్య,పోచయ్య,రాజనర్సు,బాలయ్య,ఐలయ్య,నక్క మల్లేశం,జక్కుల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



తెలిపారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యాలయంలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం మండలంలోని దేవాపూర్ లో గల ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి రిజిస్టర్లు, తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని, గుత్తేదారుల సమన్వయంతో త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పటిష్టంగా రోడ్డు భద్రత నిబంధనలు అమలు

**-జిల్లా రవాణా అధికారి సిహెచ్ రంజిత్...**

**మంచిర్యాల, డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి):** జిల్లాలో రోడ్డు భద్రతా నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి సిహెచ్ రంజిత్ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనదారులకు సరైన ధ్రువపత్రాలు లేకున్నా, నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ కార్యక్రమానికి నిర్దేశించిన 69.63 కోట్ల రూపాయల ఆదాయ లక్ష్యానికి గాను, ఇప్పటి వరకు 55.48 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 48 ఓవర్ లోడింగ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, 77 డ్రైవింగ్ లైసెన్స్‌లు సస్పెండ్ చేయడం జరిగిందని, వసూలు చేయబడిన పన్ను, జరిమానాతో కలిపి మొత్తం 27.92 కోట్ల రూపాయలు కాంపౌండింగ్ రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ ఉత్తర్వుల ప్రకారం ఒకే వాహనం ఒక సంవత్సరం లోపు 2వ సారి, అంతకంటే ఎక్కువసార్లు ఓవర్‌లోడ్ చేయబడినట్లు గుర్తించినట్లయితే, కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రిజిస్ట్రేషన్ అథారిటీ చట్టం ప్రకారం 6 నెలల పాటు వాహనం అనుమతిని సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. సస్పెన్షన్ సమయంలో ఏదైనా సస్పెండ్ చేయబడిన వాహనం తిరుగుతున్నట్లు గుర్తించినట్లయితే, వాహనాన్ని స్వాధీనం చేయడం జరుగుతుందని, వాహన యజమానులు, డ్రైవర్లు మోటారు వాహన నియమాలను ఖచ్చితంగా పాటించాలని, ఓవర్‌లోడింగ్‌ను నివారించాలని, సురక్షితమైన ప్రయాణానికి, రవాణాకు సహకరించాలని తెలిపారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి


**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి):** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు



ప్రక్రియ చేపట్టిందని, ఈ క్రమంలో కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని తాండూరు మండలం రేపల్లెవాడలో గల మహేశ్వరి కాటన్ జిన్నింగ్ మిల్లును సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. ఈసారి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ సంవత్సరం క్వింటాల్ పత్తికి 8 వేల 110 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అధిక దిగుబడి సాధించిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసి ధ్రువీకరించుకోవాలని, పంట ఉత్పత్తి ఆధారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయానికి కొనుగోలు కేంద్రాలకు నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని తీసుకువచ్చే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన లక్ష్మీ రామచంద్రం...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 23(మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లక్ష్మీ రాంచంద్రం సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను దాత లక్ష్మి రామచంద్రం ప్రారంభించారు, ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ తన సొంత గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అడగగానే ఆరవ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నామని రామచంద్రం ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆయన అన్నారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి పంచాయతీ కార్యదర్శి నాంపల్లి లు పాఠశాలకు తాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థుల సమస్యను ఆయన దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన రామచంద్రం వెంటనే విద్యార్థులకు తాగునీటి సమస్య తీర్చే విధంగా ఆరో ప్లాంటును ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగరాజు ఉపసర్పంచ్ మల్లేశం దాత లక్ష్మి రామచంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు



**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి):** జిల్లాలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్సి, ఎస్టి అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డిసిపి ఎ భాస్కర్, బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి పోలీస్, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు, నూతనంగా ఎన్నికైన ఎస్సి, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసులు, పరిష్కారం, బాధితులకు న్యాయం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నెలకొన్న ఎస్సి, ఎస్టి సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు కార్యచరణ ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో తప్పుడు కేసులు నమోదు చేసిన వాటి వివరాలను స్పష్టంగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులలో ఫిర్యాదుదారులు చేసిన ఫిర్యాదులో వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే సమగ్ర విచారణ జరిపి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత సమావేశంలో చర్చించిన ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించేందుకు పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదించగా కొంతమేర మంజూరు చేయడం జరిగిందని, సదరు పరిహారం మొత్తాన్ని బాధితులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రతి నెల నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం నిర్వహణలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పౌర హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గంజాయి, నిషేధిత మాదకద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక నిఘా చేపట్టాలని, జిల్లాలో క్రయ విక్రయాలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు నిర్వహించాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన సంక్షేమ వసతి గృహాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, నాణ్యమైన విద్య బోధన అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దమ్మ నారాయణ, చిలుక రాజనర్సు, బెక్కం రాజారావు, దుర్గం ఎల్లయ్య, పెద్ది రాజన్న, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం కృష్ణమూర్తి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా మాధ్యమిక విద్యాశాఖ అధికారి అంజయ్య, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్స్ పై పని భారం తగ్గించాలి...




**మధిర డిసెంబర్23( మన వార్త ):** మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేసి ఆశ వర్కర్స్ సమస్యను పరిష్కరించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జంగం ప్రశాంత్ కి వినతి పత్రం ఇచ్చారుని నిఈ సందర్భంగా మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడానికి ఆశ వర్కర్లు నిరంతరం సిద్ధంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లకు లెప్రసీ సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం,ఆరోగ్యశాఖ అధికారులు ఆదేశిస్తున్నారని దీనివల్ల ఆశ వర్కర్ల తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని ప్రతి సంవత్సరశీ లెప్రసి సర్వే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విధంగా ఆశలను ఇబ్బందులు గురి చేస్తూ డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేయాలని చూస్తుందని ఆశ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. గత మూడు సంవత్సరంలో లెప్రసీ సర్వే డబ్బులు చెల్లింపు కోసం పెద్ద పోరాటమే చేయాల్సి వచ్చిందని, ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తామని అంతకుముందు పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చారని ఇప్పుడు ఈ అంశాలకు భిన్నంగా మళ్ళీ సమస్యలు సృష్టించడం ఆశలను గందరగోళం చేయటం సమంజసం కాదన్నారు. ని పారితోషకం ఇవ్వకుండా వివిధ సర్వేల పేరుతో ఆశ వర్కర్స్ లను బండ చాకిరి చేయించుకుంటూ వారిపై పని భారం పెంచుతూ మానసిక వేదనకు గురిచేస్తున్నారన్నారు గతంలో పెండింగ్ లో ఉన్న లెప్రసీ సర్వే,పల్స్ పోలియో,ఎలక్షన్స్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. నినేటికీ ఆశలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం చెల్లించడం లేదు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఫిక్స్ వేతనం నిర్ణయం చేయలేదు పని భారం నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి చాలీచాలని పారితోష్కాలతో ఆశలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆశాలకు ఫిక్సిడ్ వేతనం 18 వేలు నిర్ణయించి ఆశలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. దీనికి భిన్నంగా ప్రభుత్వం అదనంగా చెల్లించాల్సిన డబ్బులు కూడా ఎగ్గొట్టాలని చూడడం అన్యాయమన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎలక్షన్ డ్యూటీలు చేసిన ఆశలకు ఇంకా కొందరికి డబ్బులు చెల్లించ లేదన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి వర్కర్స్ ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్రు సుధారాణి కోటమ్మ ఉషారాణి రోజా వెంకటేశ్వరి, రమాదేవి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కానుగోలు కేంద్రాలను పరిశీలించిన వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ శ్రీమతి జీ.లక్ష్మీబాయి, ని మధిర చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర డిసెంబర్23( మన వార్త):** మధిర పరిధిలో వ్యవసాయ ప్రభుత్వ పత్తి మరియు ధాన్యం కొనుగోలు కేంద్రాలను శ్రీ జి. లక్ష్మీబాయి, సంచాలకులు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, హైదరాబాద్ వారు పి.రవికుమార్, అడిషనల్ డైరెక్టర్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, హైదరాబాద్ మరియు మధిర చైర్మన్ బండారు నరసింహారావు కలిసి పరిశీలించారు. ఈ సందర్భనలో భాగముగా మధిర పరిధిలో మాటూరు క్రాస్ రోడ్డులో ఉన్న మంజీత్ కాటన్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రము పరిశీలించి అక్కడ ఉన్న రైతు బట్టు నాగమల్లేశ్వరరావు ను రైతు దినోత్సవం సందర్భంగా శాలువ కప్పి సన్మానించారు. నినిఆ తర్వాత వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర మెయిన్ యార్డ్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి అక్కడ ఉన్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర కార్యదర్శి కె.చంద్రశేఖర్, మధిర సెంటర్ కాటన్ పర్చేసింగ్ ఆఫీసర్ జి.అనిల్ కుమార్, మధిర మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కే.సాయి దీక్షిత్, ముదుపల్లి క్లస్టర్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ అమృత మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి):**జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్టిసి విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ పై పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారుల సంస్థ అధికారులు హైదరాబాద్, కరీంనగర్, చంద్రాపూర్ రహదారిపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, టోల్‌గేట్ వద్ద నిలిపి వున్న వాహనాలను తక్షణమే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు సెల్లార్ స్థలాలు కేవలం పార్కింగ్ కోసం మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని, నాళాలపై అనధికార నిర్మాణాలను వెంటనే తొలగించాలనీ, సంబంధిత భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 363 పక్కన ఉన్న అక్రమ హోటళ్లు, వ్యాపార కార్యకలాపాలను వెంటనే తొలగించాలని, విద్యుత్ శాఖ అధికారులు రహదారుల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని, మిషన్ భాగీరథ పైప్‌లైన్లు రహదారి అంచుల్లో పాతే ముందు ఆర్ అండ్ బి శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. కూరగాయల వ్యాపారులు రోడ్లపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శ్రీరాంపూర్ బస్ స్టాండ్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు బస్ స్టాండ్ వెనుక భాగానికి మార్చాలని, బస్ స్టాండ్‌కు సంబంధించిన అటవీ అనుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మందమర్రి వంతెన వద్ద కూరగాయల వ్యాపారులు ఆక్రమించిన ప్రదేశాలను క్లియర్ చేయాలని, హైవేలకు వెళ్లే రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో లైసెన్సులు రద్దు అయిన వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను ప్రతి వారం ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. జనవరి–2026 నెలలో రోడ్డు భద్రత ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, రహదారి నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన సంవత్సరం వస్తున్న సందర్భంలో వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలకు విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నార




## వైస్ ఎంపీపీ భావండ్ల ఆనంద్ ఆధ్వర్యంలో సిద్ధిగారి రాజా జన్మదిన వేడుకలు



కడ్తాల్ మండలంలో వైస్ ఎంపీపీ భావండ్ల ఆనంద్ గారి ఆధ్వర్యంలో సిద్ధిగారి రాజా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.నివైస్ ఎంపీపీ భావండ్ల ఆనంద్ మాట్లాడుతూ, సిద్ధిగారి రాజా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ సేవాభావంతో పనిచేస్తున్న వ్యక్తి అని ప్రశంసించారు. యువత సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.నిఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మంకీ శ్రీకాంత్ ,వగు రమేష్ ,గురిగళ్ల సాయి, పోతగాళ్ల సాయి,టిల్లు,కళ్ళ అంజి, తదితులు పాల్గొన్నారు....

## భారత ప్రభుత్వ అదనపు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నరేష్ కుమార్



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, డిసెంబర్ 23, మనవార్త.** భారత ప్రభుత్వ అదనపు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నర్సింగోజు నరేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ లా అండ్ జ్యుడిషియల్ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం తనను స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నియమించడం సంతోషకరంగా ఉందని, తన పదవికి పూర్తి న్యాయం చేస్తానని నరేష్ కుమార్ తెలిపారు. కౌన్సిల్ మెంబర్ గా నియమించిన కేంద్ర ప్రభుత్వానికి, సహకరించిన సీనియర్ న్యాయవాదులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి):**జిల్లాలో దాగి ఉన్న పర్యాటక అందాలను ఫొటోలు, వీడియోల రూపంలో పరిచయం చేసిన వారికి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భారీ నగదు బహుమతులు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో కల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంతరెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో ఇప్పటివరకు ప్రాచుర్యం పొందని పర్యాటక ప్రాంతాలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ పోటీ నిర్వహించబడుతుందని, ప్రజలకు తెలియని జలపాతాలు, పురాతన దేవాలయాలు, ట్రెక్కింగ్ పాయింట్లు వంటి 100 కొత్త గమ్యస్థానాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి, వన్యప్రాణులు, కళా – సంస్కృతి, వారసత్వం, జలాశయాలు, వంటకాలు, గ్రామీణ జీవనం, రిసార్ట్స్, ఆధ్యాత్మిక ప్రాంతాలు, సాహస పర్యటనలు వంటి అంశాలపై ఫోటోలు, వీడియోలు పంపవచ్చని తెలిపారు. ఎంచుకున్న ప్రదేశానికి సంబంధించి 3 మంచి ఫొటోలు, గరిష్టంగా 50 సెకన్ల నిడివి గల వీడియో, ఆ ప్రదేశానికి రవాణా, బస, బడ్జెట్ వివరాలతో కూడిన 100 పదాల సమాచారాన్ని పోస్టర్ లో పేర్కొన్న గూగుల్ ఫామ్, సోషల్ మీడియా ఎకౌంట్లకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు. ఉత్తమ ఎంట్రీలకు మొదటి బహుమతిగా 50 వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా 30 వేల రూపాయలు, తృతీయ బహుమతిగా 20వేల రూపాయలు అందించడం జరుగుతుందని, 10 మందికి హరిత హోటల్స్ లో 2 రోజులు, 1 రాత్రి ఉచిత వసతి కన్సోలేషన్ బహుమతులుగా అందజేస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు జనవరి 5వ తేదీ లోగా ఎంట్రీలు పంపించాలని, విజేతలను సంక్రాంతి కైట్ ఫెస్టివల్ సందర్భంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల మెట్ల మార్గంలో భక్తుల భద్రతపై ఆవేదన



**–పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ...**

**మంచిర్యాల, డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి):**కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి శ్రీ ఏడుకొండల వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సందర్భంగా, తిరుమల మెట్ల మార్గంలో నెలకొన్న దయనీయ పరిస్థితులపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భక్తితో మెట్ల మార్గం ద్వారా కొండలెక్కుతున్న సమయంలో అక్కడ ఏర్పడిన పరిస్థితులు తన మనసును తీవ్రంగా కలచివేశాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఏడుకొండల మెట్ల మార్గం అత్యంత నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. మెట్ల దారి పొడవునా ప్లాస్టిక్ వ్యర్థాలు, కన్‌స్ట్రక్షన్ వేస్ట్ పేరుకుపోయి ఉండటం వల్ల భక్తులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని తెలిపారు. టాయిలెట్ ఇన్నోవేషన్ల పేరుతో ఏర్పాటు చేసిన కమోడ్లు, మెట్ల మధ్యలో పెట్టిన స్టీల్ ట్రేల కారణంగా భక్తులు సరిగా నడవలేని ప్రమాదకర పరిస్థితి నెలకొందని, కాళ్లకు గాయాలయ్యే అవకాశం అధికంగా ఉందని తెలిపారు. అంతేకాకుండా, కనీసం ఫస్ట్‌ఎయిడ్ కేంద్రాలు కూడా మెట్ల మార్గంలో అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి మెట్టు వద్ద భక్తులు బస్సులు, కార్ల మధ్య నుంచి ప్రాణాలకు తెగించి రోడ్డు దాటాల్సి వస్తోందని, ఇది భక్తుల భద్రతపై తీవ్రమైన నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఈ పరిస్థితులపై ఏపీ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించాలని కోరారు. అవసరమైతే ప్రధాని నరేంద్ర మోదీతో చర్చించి, తిరుమల మెట్ల మార్గంలో తక్షణమే మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భక్తుల భద్రత, శుభ్రత, గౌరవంతో దర్శనం జరగడం అత్యంత ప్రాధాన్యమని, తిరుమల వంటి పవిత్ర క్షేత్రంలో ఇటువంటి పరిస్థితులు కొనసాగడం అనర్థమని ఆయన స్పష్టం చేశారు.

## హంసిణి, ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్‌లలో విద్యార్థుల కోసం మహావతార్ నరసింహ మూవీ షో



**వేములవాడ డిసెంబర్ 23 (మన వార్త)**వేములవాడ పట్టణంలోనీ హంసిణి, ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్‌లలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మూవీ షోను ఏర్పాటు చేశారు. ఈ మూవీ షోను రెండు రోజుల పాటు సోమవారం, మంగళవారం నిర్వహించారు. స్కూల్ క్యాంపస్‌లోని సెమినార్ హాల్‌లో అన్ని హంగులతో ప్రముఖ చిత్రం 'మహావతార్ నరసింహ' ను విద్యార్థులకు ప్రదర్శించారు. ఈ సినిమా ప్రదర్శనను పిల్లలు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా తిలకించారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ నరాల సంతోష్ మాట్లాడుతూ, సినిమా వల్ల పిల్లలందరూ రిలాక్స్ అయ్యారని తెలిపారు. క్రమం తప్పకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల్లో ఒత్తిడి తగ్గి, ప్రశాంతంగా ఉండి చదువుపై మరింత శ్రద్ధ చూపుతారని అన్నారు. ప్రతిరోజూ పిల్లలకు అన్నింటికన్నా ఉత్తమమైన విద్యతో పాటు వినోదం అందించాలనే లక్ష్యంతో స్కూల్ యాజమాన్యం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారికో న్యాయం విలేఖరికి ఓ న్యాయమా..?

**–రాజ్యాంగం అందరికీ సమాన హక్కు కల్పించింది కదా..?**

**–రిపోర్టర్ ని దూషించిన డిప్యూటీ కమిషనర్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు...**

**–వివరణ కోరితే బెదిరింపులకు పాల్పడ్డ ముషీరాబాద్ డిసి రామాంజనేయులు రెడ్డి...**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, డిసెంబర్ 23, మనవార్త.** అవినీతి అక్రమాలపై వివరణ కోరినందుకు ఓ జర్నలిస్టును ముషీరాబాద్ డిప్యూటీ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడంతో పాటు బెదిరింపులకు పాల్పడుతూ దుర్భాషలాడిన విషయం పై గ్రేటర్ హైదరాబాద్ రిపోర్టర్లు చిలకలగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం వృత్తి రీత్యా అధికారులకు ఎవరైనా ఫిర్యాదు చేసిన లేక ఏదైనా సమస్య కాని అవినీతి అక్రమాలు కానీ అధికారుల దృష్టికి వేము తీసుకువెళ్లినప్పుడు తిరిగి వాళ్ళని దానికోసం వివరణ అడగడం సహజమని అలా అడిగినందుకు జిహెచ్ఎంసిలో ఉన్నత అధికారి అయ్యుండి తన స్థాయిని మరిచి ఓ డిప్యూటీ కమిషనర్ రిపోర్టర్ను దూషించటంతో పాటు బెదిరింపులకు పాల్పడినందుకు యావత్ జర్నలిస్టులోకం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే ఓ అధికారిని ఓ రిపోర్టర్ తిట్టి ఉంటే ఇప్పటి వరకే కేసు నమోదు చేసి రిపోర్టర్ని అరెస్టు చేసే వారిని అలాంటిది రిపోర్టర్లను తిట్టిన మున్సిపల్ ఉన్నత అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.



## సబ్జా గింజలే కదా అని లైట్ తీసుకుంటున్నారా..




సబ్జా గింజల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం అందరికీ తెలిసిందే. వీటిని నానబెట్టి తీసుకోవడం వల్ల మరిన్ని ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయి.సబ్జా గింజల్లో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. వీటిలో విటమిన్ ఎ, ఇ, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మెండుగా ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. ఇవి తరచూ మన డైట్‌లో చేర్చుకోవడం వల్ల జీవక్రియలను మెరుగుపరుస్తాయి. బరువును కంట్రోల్ లో ఉంచుతాయి. రక్తాన్ని శుద్ధి చేస్తాయి. వీటిలోని ఫైబర్ కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. కేవలం ఇవి మాత్రమే కాకుండా సబ్జా గింజల వల్ల ఇంకా ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం..ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. అయితే కొన్ని ప్రతికూల గుణాలను కూడా ఇవి కలిగివుంటాయి. షుగరు వ్యాధి ఉన్నవారు పొరపాటున కూడా సబ్జా గింజలు తినకూడదు. రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రించడానికి మందులు వాడుతుంటారు. సబ్జా గింజలు ఈ మందులకు ప్రతిస్పందించే గుణాలను కలిగివుండటంవల్ల శరీరానికి హాని జరుగుతుంది. సబ్జాగింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి రక్తాన్ని పలుచగా చేయడంవల్ల రక్తం గడ్డకట్టే ప్రక్రియ నెమ్మదిస్తుంది. సబ్జా గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. రోజుకు 4 నుంచి 5 సార్లు తీసుకుంటే అజీర్ణ సమస్యలు ఏర్పడతాయి. వీటిల్లో పీచుఎక్కువగా ఉండి త్వరగా జీర్ణం కావు. ఇటువంటి పరిస్థితుల్లో జీర్ణవ్యవస్థ గందరగోళంగా మారుతుంది. శరీరాన్ని వేడి నుంచి రక్షించడంలో వీటిది కీలకపాత్ర. అంతేకాదు.. మెరుగైన ఆరోగ్యాన్నిస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. డీహైడ్రేషన్, శ్వాసకోశ వ్యాధులు, మలబద్ధకం లాంటివాటికి సబ్జా గింజలు మంచి ఔషధంగా పనిచేస్తాయి. కొబ్బరి నూనెలో సబ్జా గింజల పిండిని కలిపి రాయడంవల్ల సోరియాసిస్, ఎగ్జిమా వంటి వ్యాధులను నయం చేస్తుంది. సబ్జా గింజలను క్రమం తప్పకుండా తీసుకోవడంవల్ల కొత్త చర్మ కణాలకు అవసరమైన కొల్లాజెన్ ప్రవిస్తుంది. సబ్జా గింజల్లో ఉండే యాంటిస్పాస్మోడిక్ లక్షణాలు కండరాల సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. కండరాలకు విశ్రాంతినిస్తాయి.

## రొమ్ము క్యాన్సర్ని తగ్గించే కాలిఫ్లవర్..!




మనకు దొరికేటువంటి ఎన్నో కాయగూరలలో ఎన్నో రకాల పోషకాలు సైతం ఉంటాయి.. అయితే ఇందులో కొంతమంది కొన్నిటిని తినడానికి ఇష్టపడతారు. మరికొన్నిటిని ఇష్టపడరు..కాలీఫ్లవర్ అనేది తినడానికి చాలా మంది పెద్దగా ఇష్టపడుతూ ఉండరు..దీనిని తినక పోవడానికి ముఖ్య కారణం రుచి వాసనా అని కూడా చెప్పవచ్చు. అయితే కాలీఫ్లవర్ వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నవి.. వాటి గురించి చూద్దాం.కాలిఫ్లవర్ లో ఉండేటువంటి పోషకాలు సైతం క్యాన్సర్ కణాలను పెరగకుండా సహాయపడతాయి. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్ వంటి ప్రమాదాన్ని తగ్గించడానికి ఇవి ఎక్కువగా ఉపయోగపడతాయి.కాలీఫ్లవర్ తినడం వల్ల ఎక్కువగా కడుపునొప్పి వస్తుందని అనుకుంటూ ఉంటారు. అయితే ఇది జీర్ణక్రియను సైతం మెరుగుపరచడంలో చాలా ఉపయోగపడుతుంది ఇది శరీరం నుంచి ఏవైనా హానికరమైన పదార్థాలను సైతం బయటికి త్రోల్లడానికి కూడా సహాయపడుతుంది.ఎముకలను బలంగా ఉండేందుకు కావలసినటువంటి క్యాల్షియం కాలిఫ్లవర్లలో చాలా ఎక్కువగానే ఉంటుంది ఇది ఎముకల దృఢత్వంగా ఉండడానికి కూడా సహాయపడుతుందట.కాలీఫ్లవర్ లో విటమిన్-%జ% అనేది చాలా పుష్కలంగా ఉంటుంది ఇది రోగ నిరోధక శక్తిని సైతం పెంచడానికి సహాయపడుతుంది. దీనివల్ల అనారోగ్య సమస్యల నుంచి కూడా మనం కాపాడుకోవచ్చు.కాలిఫ్లవర్ తో జుట్టుతోపాటు చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది జుట్టు పల్చగా ఉన్నవారు జుట్టు రాలుతున్న వారు ఈ కాలిఫ్లవర్ ని అప్పుడప్పుడు తినడం వల్ల అలాంటి సమస్య నుంచి బయట పడవచ్చు. అందుకే ఈ కాలీఫ్లవర్లని మన డైట్ లో చేర్చుకోవడం చాలా ఉత్తమం. అధిక రక్తపోటుతో ఇబ్బంది పడుతున్న వారు ఈ కాలిఫ్లవర్ చాలా బాగా ఉపయోగపడుతుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది రక్తంలో ఉండే కొవ్వును సైతం తగ్గిస్తుంది. కాలిఫ్లవర్ మెదడు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరిచేలా చేస్తుంది. మతిమరుపు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి ఇది ఒక దివ్య ఔషధంలా కూడా పనిచేస్తుంది.

## యాలకుల అద్భుతమైన ప్రయోజనాలు..



మన వంటింట్లో దొరికే మసాలా దినుసులలో యాలకులు కూడా ఒకటి. భారతదేశంతో పాటు ఇతర దేశాల్లో కూడా ఈ యాలకులను విరివిగా ఉపయోగిస్తూ ఉంటారు. ఈ యాలకులని ఎన్నో రకాల వంటల్లో ఉపయోగిస్తూ ఉంటారు. ఇవి కేవలం రుచి పరంగానే మాత్రమే కాకుండా వాసన పరంగా కూడా ఎంతో అద్భుతంగా ఉంటాయి. యాలకులను తరచుగా వినియోగించడం వల్ల ఎన్నో రకాల సమస్యల నుంచి బయటపడవచ్చు. ఇందులో విటమిన్స్ తో పాటు ఫైబర్, జింక్, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం లాంటి అనేక పోషక పదార్థాలు ఉన్నాయి.నోటి దుర్వాసన లాంటి సాధారణ సమస్యలతో పాటు గుండె పోటు లాంటి అసాధారణ సమస్యలను నివారించడంలో యాలకులు కీలకపాత్ర వహిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు ప్రతిరోజు రాత్రి ఒక యాలకులు తిని ఒక గ్లాసు వేడి నీరు తాగడం వల్ల శరీరంలో ఉష్ణోగ్రతలు పెంచుతుంది. కేవలం ఇది మాత్రమే కాకుండా యాలకుల వల్ల ఇంకా ఎన్నో రకాల ప్రయోజనాలు కూడా ఉన్నాయి. జీర్ణవ్యవస్థను మెరుగు పరచడమే కాకుండా క్యాన్సర్ లాంటి వ్యాధుల్ని కూడా అడ్డుకుంటాయి. డిప్రెషన్ నుంచి బయట పడాలంటే యాలకుల టీకానీ, పాలుకానీ తాగితే సరిపోతుంది. అలాగే ఇవి సంతాన సాఫల్యతను పెంచుతాయి. వీటిలో సినియోల్ అనే కాంపౌండ్ పురుషుల్లో నరాల పటిష్టతకు ఉపయోగపడుతుంది. ప్రతి రోజు చిటికెడు యాలకుల పొడి వాడినా కూడా సంతానం కలుగుతుంది. నరాల బలహీనత ఉన్నవారు, లైంగిక సామర్థ్యం లేనివారు ప్రతిరోజు యాలకులు వాడాలని వైద్యులు సూచిస్తున్నారు. కడుపులో మంట, నొప్పి వంటివి ఉంటే ఇవి పోగొడతాయి. నెగెటివ్ ఆలోచనల నుంచి మనల్ని యాలకులు కాపాడతాయి. ప్రతిరోజు యాలకుల టీ తాగితే మంచి ఫలితాలు ఉంటాయి. కఫం, దగ్గు, ఊపిరాడకపోవడం, రొమ్ము దగ్గర ఏదో పట్టేసినట్లు ఉండటం వంటి సమస్యలతో బాధపడేవారు యాలకుల్ని వాడాలి. కఫాన్ని తగ్గిస్తాయి. ఆస్తమా, బ్రాంకైటిస్ ను కూడా నయం చేస్తాయి. యాలకుల్లో మాంగనీస్ ఎక్కువగా ఉంటుంది. డయాబెటిస్ నుంచి కాపాడుతుంది. ఈ దిశగా ఇంకా ప్రయోగాలు కొనసాగుతున్నాయి. బ్లడ్ ప్రెజర్ ను ఎక్కువ, తక్కువ కాకుండా యాలకులు చూస్తాయి. క్యాన్సర్ వస్తే అది త్వరగా పెరగకుండా కాపాడతాయి. ఉద్రిక్తతలను కూడా తగ్గిస్తాయి. ఒత్తిడిలో ఉన్నవారు టీకానీ, పాలల్లోకానీ యాలకుల పొడి వేసుకొని తాగితే చాలా మంచిది.

## రక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్ అవ్వాలంటే





వేపాకుతో ఇలా చేయాల్సిందే?నిప్రస్తుత రోజుల్లో ఎక్కువ శాతం మందిని వేధిస్తున్న సమస్య మధుమేహం. చిన్న పెద్ద అనే వయసు తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ మధుమేహ సమస్యతో బాధపడుతున్నారు ఇదిలా ఉంటే చాలామంది డయాబెటిస్ బారిన పడిన తర్వాత షుగర్ కంట్రోల్ కావడం లేదని తెగ బాధ పడుతూ ఉంటారు.ఇక అలాంటి వారు షుగర్ కంట్రోల్ కావాలంటే ప్రతిరోజు వ్యాయామం చేయడంతో పాటు, ఆహారపు అలవాట్లను, నిద్ర అలవాట్లను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. అంతేకాదు ఆయుర్వేదంలో షుగర్ ను కంట్రోల్ చేయడానికి వేప ఎంతో బాగా ఉపయోగపడుతుందట. ప్రతిరోజు వేపాకులను నమిలి తిన్నా, వేప కషాయం చేసుకుని తాగినా మంచి ఫలితాలు ఉంటాయట. వేప యాంటీ సెప్టిక్ గా పనిచేస్తుంది. దానిలో అనేక వ్యాధులను తరిమికొట్టే గొప్ప లక్షణం ఉంటుంది. వేప చెట్టులోని ప్రతి భాగం ఔషధ యుక్తమే. వేప డయాబెటిస్ ను పూర్తిగా నయం చేయలేక పోవచ్చు కానీ వ్యాధి తీవ్రత ను మాత్రం తగ్గించగలదు. డయాబెటిస్ ఎక్కువగా పెరగకుండా చేయగలదు. ప్రతిరోజు ఒక క్రమ పద్ధతిలో ఉదయం లేవగానే వేపాకులను తిన్నా, వేప ఆకులతో కషాయం తయారుచేసుకొని తాగినా రక్తంలో షుగర్ స్థాయిలు తగ్గుతాయి. వేపాకుల కషాయం తయారు చేసుకోవడానికి 20 వేపాకులను నీళ్ళలో వేసి నీరంతా వేపాకుల రసం దిగి పచ్చగా మారేదాకా మరిగించుకోవాలి. ఆపై దానిని వడకట్టి వేడిగా కానీ చల్లార్చిన తర్వాత గాని రోజుకు రెండు సార్లు తాగితే డయాబెటిస్ కంట్రోల్ అవుతుందని చెబుతున్నారు. ఇక డయాబెటిస్ ను కంట్రోల్ చేయడమే కాకుండా వేపాకు చర్మ వ్యాధులకు, నోటి సమస్యలకు, ఇన్ఫెక్షన్లు, శరీరం మంట తదితర ఆరోగ్య సమస్యలకు ఎంతగానో ఉపయోగపడుతుంది.నిని

# క్రిస్మస్ కానుకగా థియేటర్లలోకి– 'మిషన్ సాంటా'..




–భారతీయ యానిమేషన్ రంగంలో సరికొత్త మైలురాయి...

డిసెంబర్ 23, 2025 : భారతీయ యానిమేషన్ రంగానికి గర్వకారణంగా నిలిచే భారీ యానిమేటెడ్ ఫీచర్ చిత్రం 'మిషన్ సాంటా' ఈ నెల 25న క్రిస్మస్ కానుకగా థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందిన ఈ చిత్రం ఇటీవల యానిమేషన్ చిత్రాలకు లభించిన ఆదరణకు కొనసాగింపుగా కొత్త రికార్డులు సృష్టించేందుకు సిద్ధమైంది. భారత్‌తో పాటు ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో ఒకేసారి విడుదలవుతుండగా, తెలుగు రాష్ట్రాల ప్రధాన నగరాల్లో కూడా అదే రోజున ప్రదర్శించనున్నారు.నిఅత్యున్నత స్థాయి యానిమేషన్ నాణ్యత, వేగంగా సాగే కథనం, ఉత్కంఠభరిత సాహసాలు, హృదయాలను తాకే భావోద్వేగాలతో ఈ చిత్రాన్ని హై ఎనర్జీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు కుటుంబ సమేతంగా థియేటర్లలో ఆస్వాదించేలా రూపొందిన ఈ చిత్రం భారతీయ యానిమేషన్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.నిలాస్ ఏంజిల్స్‌లో కథ, కథనం, పాత్రల రూపకల్పన పూర్తయ్యాక, భారతీయ సీనియర్ యానిమేషన్ నిపుణుల పర్యవేక్షణలో సుమారు 20 నెలల పాటు 150 మందికి పైగా కళాకారుల కృషితో ఈ చిత్ర నిర్మాణం పూర్తయ్యింది. బ్రాడ్‌విజన్ ఇండియా, స్టూడియో 56 సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం భారతీయ యానిమేషన్ సత్తాను ప్రపంచ స్థాయికి చాటిచెప్పే లక్ష్యంతో రూపొందింది. ఇంగ్లీష్ భాషలో విడుదలవుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ప్రీమియం యానిమేటెడ్ థియేట్రికల్ అనుభవాన్ని అందించనుందని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.


# బెట్టింగ్ యాప్ వ్యవహారం..



– సీఐడీ విచారణకు హాజరైన మంచు లక్ష్మి...

హైదరాబాద్ డిసెంబర్ 23, 2025 : నిషేధిత బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించిన కేసులో సినీ నటి మంచు లక్ష్మి మంగళవారం హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయానికి హాజరయ్యారు. లక్డీకపూల్‌లో ఉన్న సీఐడీ కార్యాలయానికి చేరుకున్న ఆమెను అధికారులు సుదీర్ఘంగా విచారించారు. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రచారం చేసినందుకు ఆమెకు అందిన పారితోషికం, కమీషన్లు, లావాదేవీల వివరాలపై సీఐడీ అధికారులు స్పష్టత కోరినట్లు సమాచారం.నిఇదే కేసులో గతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా మంచు లక్ష్మిని విచారించిన విషయం తెలిసిందే. ఇప్పుడు సీఐడీ మరిన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తూ కీలక వివరాలను సేకరిస్తోంది. ఈ బెట్టింగ్ యాప్‌ల ప్రచారం వల్ల సామాన్య ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ కేసును దర్యాప్తు సంస్థలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులు విచారణకు హాజరయ్యారు. సెలబ్రిటీల ప్రచారమే యాప్‌లకు ఆదరణ పెరగడానికి కారణమవుతోందన్న ఆరోపణలతో అధికారులు లోతైన దర్యాప్తు చేపట్టారు. బెట్టింగ్ యాప్‌ల వెనుక ఉన్న ఆర్థిక లావాదేవీలు, ప్రచార ఒప్పందాలు, బాధ్యత అంశాలపై సీఐడీ దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# కృతి సనన్ సోదరి నూపుర్ సనోన్ పెళ్లికి ముహూర్తం ఖరారు..



హైదరాబాద్ డిసెంబర్ 23, 2025 : బాలీవుడ్ అగ్ర హీరోయిన్ కృతి సనన్ సోదరిగా ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నూపుర్ సనోన్ పెళ్లికి వేళ వచ్చినట్టు బాలీవుడ్ వర్గాల్లో చర్చ సాగుతోంది. మోడల్‌గా, నటిగా, మ్యూజిక్ వీడియోల ద్వారా మంచి గుర్తింపు సంపాదించిన నూపుర్ సనోన్, ప్రముఖ గాయకుడు స్టెబిన్ బెన్‌తో కొంతకాలంగా సన్నిహితంగా కనిపిస్తూ వస్తున్నారు. వీరిద్దరి మధ్య ప్రేమాయణం సాగుతోందన్న వార్తలు గత కొన్ని నెలలుగా బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.నితాజాగా జాతీయ మీడియా కథనాల ప్రకారం, నూపుర్ సనోన్ స్టెబిన్ బెన్ జంట త్వరలోనే వివాహ బంధంతో ఒక్కటయ్యేందుకు సిద్ధమైంది. జనవరి 11న రాజస్థాన్‌లోని ఉదయపూర్ వేదికగా వీరి వివాహం జరగనుందని సమాచారం. జనవరి 9 నుంచి ప్రీ వెడ్డింగ్ కార్యక్రమాలు ప్రారంభమై, మూడు రోజుల పాటు వేడుకలు జరగనున్నాయని తెలుస్తోంది. కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఈ వివాహాన్ని అత్యంత సింపుల్‌గా, వ్యక్తిగతంగా నిర్వహించాలన్నదే ఈ జంట నిర్ణయంగా సమాచారం.పరిశ్రమ నుంచి కొద్దిమంది సన్నిహితులు మాత్రమే ఈ వేడుకలకు హాజరుకానుండగా, వివాహానంతరం ముంబైలో గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. జనవరి 13న జరిగే ఈ విందుకు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఇటీవల ఒక ఇంటర్వ్యూలో స్టెబిన్ బెన్ తన వ్యక్తిగత జీవితంపై స్పష్టత ఇవ్వకుండా, భవిష్యత్తు ఏం తీసుకొస్తుందో చెప్పలేమన్న వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మొత్తానికి నూపుర్ సనోన్ పెళ్లి వార్తలు బాలీవుడ్‌లో మరోసారి సందడి చేస్తున్నాయి.

# 'మా బాడీ మా ఇష్టం'

## నటుడు శివాజీకి అనసూయ గట్టి కౌంటర్



హైదరాబాద్ డిసెంబర్ 23, 2025: నటుడు శివాజీ తన తాజా చిత్రం 'దండోరా' ప్రీ రిలీజ్ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్‌లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. సోమవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన ఈ ఈవెంట్‌లో హీరోయిన్ల వస్త్రధారణపై ఆయన చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. స్త్రీ అందం చీరకట్టులోనే ఉంటుందని, శరీరం కనిపించేలా దుస్తులు ధరించడం వల్ల విలువ తగ్గిపోతుందని శివాజీ వ్యాఖ్యానించారు. అలాగే గ్లామర్ ప్రదర్శనపై మాట్లాడే క్రమంలో ఆయన ఉపయోగించిన పదాలు మరింత వివాదాస్పదంగా మారాయి. బయట పొగిడినట్టే కనిపించినా, లోపల మాత్రం అలాంటి దుస్తులను అసహ్యించుకుంటారని చెప్పడం తీవ్ర విమర్శలకు గురైంది. ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు స్పందించగా, తాజాగా యాంకర్, నటి అనసూయ కూడా గట్టిగా కౌంటర్ ఇచ్చారు. సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన అనసూయ "ఇది మా బాడీ, మా ఇష్టం. మాకు నచ్చినట్టే మేం ఉంటాం" అంటూ స్పష్టమైన సందేశం ఇచ్చారు. మహిళలకు తమ శరీరంపై, తమ దుస్తులపై పూర్తి హక్కు ఉందని, వారి వ్యక్తిగత నిర్ణయాల్లో జోక్యం చేసుకోవడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు.అనసూయ స్పందనతో ఈ వ్యవహారం మరింత వేడెక్కింది. మహిళల స్వేచ్ఛ, వ్యక్తిగత హక్కులపై చర్చ మళ్లీ తెరపైకి రావడంతో నెటిజన్లు రెండు వర్గాలుగా స్పందిస్తున్నారు. ఒక వర్గం శివాజీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తుండగా, మరోవైపు మహిళలు తమకు నచ్చిన జీవనశైలిని ఎంచుకునే స్వేచ్ఛను గౌరవించాల్సిందేనని అనసూయ వ్యాఖ్యలను సమర్థిస్తోంది. మొత్తంగా 'దండోరా' ప్రీ రిలీజ్ ఈవెంట్ వ్యాఖ్యలు సినిమా కంటే ఎక్కువగా టాలీవుడ్‌లో సామాజిక చర్చకు కారణమయ్యాయి.

# నెంబర్ వన్ టీ20 బౌలర్‌గా దీప్తి శర్మ చరిత్ర



ముంబై : క్రికెటర్ దీప్తి శర్మ మహిళల టీ20 క్రికెట్‌లో ప్రపంచ నంబర్ వన్ బౌలర్‌గా అవతరించింది. అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో ఆమె తొలిసారి అగ్రస్థానాన్ని కైవసం చేసుకొని చరిత్ర సృష్టించింది. శ్రీలంకతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన దీప్తి శర్మ ర్యాంకుల్లో కీలకంగా ముందుకెళ్లింది. ఆల్‌రౌండర్‌గా స్థిరమైన ఆటతీరుతో ఆమెకు వచ్చిన పాయింట్లతో టాప్ ర్యాంక్ సాధించడం విశేషంగా నిలిచింది.నిఇటీవల వరకు ఆస్ట్రేలియాకు చెందిన అన్నాబెల్ సుదర్లాండ్ ఆగస్టు నెల నుంచి టీ20 బౌలర్ల జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతూ వచ్చింది. అయితే శ్రీలంకతో మ్యాచ్‌లో దీప్తి శర్మ కీలక వికెట్ సాధించడంతో ఆమెకు అదనపు పాయింట్లు లభించాయి. దీంతో ఒక పాయింట్ తేడాతో దీప్తి శర్మ అగ్రస్థానానికి చేరుకుంది. ఆ మ్యాచ్‌లో భారత్ ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించగా, దీప్తి శర్మ ప్రదర్శన మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేసింది.నిఇక మహిళల వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన తన నంబర్ వన్ స్థానం కోల్పోయింది. దక్షిణాఫ్రికా కెప్టెన్ లౌరా వోల్వార్డ్ అగ్రస్థానాన్ని దక్కించుకోగా, మంధాన రెండో స్థానానికి పరిమితమైంది. ఐర్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో లౌరా వోల్వార్డ్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చడంతో ఆమెకు అగ్రస్థానం దక్కింది.మహిళల టీ20 బ్యాటర్ల జాబితాలో జెమీమా రోడ్రిగ్స్ టాప్ టెన్‌లోకి ప్రవేశించింది. శ్రీలంకతో మ్యాచ్‌లో అర్ధ శతకం చేసి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్న జెమీమా ప్రస్తుతం తొమ్మిదో స్థానంలో నిలిచింది. టాప్ టెన్‌లో స్మృతి మంధాన, షఫాలీ శర్మ కూడా కొనసాగుతున్నారు. మొత్తంగా భారత మహిళా క్రికెట్‌కు ఇది గర్వకారణమైన పరిణామంగా క్రీడాభిమానులు అభినందనలు తెలియజేస్తున్నారు.

# టీ20ల్లో చరిత్రే సృష్టించిన ప్రియాందన..

## ఒకే ఓవర్‌లో 5 వికెట్లు




హైదరాబాద్ డిసెంబర్ 23, 2025 : అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో సరికొత్త చరిత్ర నమోదైంది. ఇండోనేషియా బౌలర్ గ్రెడే ప్రియాందన ఒకే ఓవర్‌లో ఏకంగా 5 వికెట్లు తీసి ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించాడు. కంబోడియాతో జరిగిన మ్యాచ్‌లో ఈ అద్భుత ఘనత సాధించి, అంతర్జాతీయ టీ20ల్లో ఒకే ఓవర్‌లో 5 వికెట్లు తీసిన తొలి క్రికెటర్‌గా రికార్డుల్లో తన పేరు లిఖించుకున్నాడు. మరో విశేషం ఏమిటంటే, ఈ ఘనతను అతడు తన తొలి ఓవర్‌లోనే సాధించాడు.నిబాలి వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇండోనేషియా 168 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేదనకు దిగిన కంబోడియా జట్టు 15 ఓవర్లకు 106/5తో పోటీలో నిలిచింది. ఈ దశలో 16వ ఓవర్‌ను బౌలింగ్ చేయడానికి వచ్చిన ప్రియాందన తన మెరుపు బంతులతో మ్యాచ్‌నే తలకిందులు చేశాడు. తొలి మూడు బంతుల్లో మూడు వికెట్లు పడగొట్టి హ్యాట్రిక్ సాధించాడు. నాలుగో బంతిని డాట్‌గా ముగించగా, ఆపై మిగిలిన రెండు బంతుల్లో మరో ఇద్దరిని పెవిలియన్‌కు పంపాడు. ఈ ఓవర్‌లో ఒక్క వైడ్ రూపంలో మాత్రమే ఒక పరుగు నమోదైంది.నిఈ ఓవర్ తర్వాత కంబోడియా జట్టు 107 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఫలితంగా ఇండోనేషియా 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. బ్యాటింగ్‌లో ప్రియాందన 11 బంతుల్లో 6 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, బౌలింగ్‌లో మాత్రం చరిత్రాత్మక ప్రదర్శనతో మ్యాచ్ హీరోగా నిలిచాడు.నిఇంతకుముందు ఒకే ఓవర్‌లో 5 వికెట్లు పడిన సంఘటనలు దేశవాళీ టీ20ల్లో మాత్రమే నమోదయ్యాయి. 2013 14లో బంగ్లాదేశ్ ఆటగాడు అల్ అమీన్ హొస్సేన్ ఈ ఘనత సాధించగా, 2019 20లో సయ్యద్ ముస్తాఖ్ అలీ ట్రోఫీలో కర్ణాటక ఆటగాడు అభిమన్యు మిథున్ ఈ ఫీట్ చేశాడు. అయితే అంతర్జాతీయ టీ20ల్లో మాత్రం ఇదే తొలి సందర్భం కావడం విశేషం. ఇప్పటివరకు ఒకే ఓవర్‌లో 4 వికెట్లు పడిన ఘటనలు 14 సార్లు నమోదైనప్పటికీ, 5 వికెట్లు మాత్రం ప్రియాందనతోనే మొదలయ్యాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com